swarna sagaram_Swarna sagaram.qxd 10/12/2026 10:29 PM Page 1



RNI : APTEL/26/A2367 OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కాణిపాకంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించండి

## జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించిన కాణిపాక పరిసర ఎస్సీ నాయకులు

**ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 12 :**

ఐరాల చిత్తూరు నగర కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ సుమిత్ కుమార్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాణిపాక పరిసర ఎస్సీ నాయకులు. జిల్లా కలెక్టర్ ను కలిసిన అనంతరం ఎం.మహేష్ స్వేరో మాట్లాడుతూ ఐరాల మండలం కాణిపాకం పంచాయతీ పరిసరాల్లో ప్రపంచ మేధావి,నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు,అంబేద్కర్ భవన్ నిర్మాణానికి గత రెండు సంవత్సరాల క్రితం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించి,వెంటనే



సోషల్ వెల్ఫేర్ డిడి మరియు ఐరాల మండల ఎమ్మార్వోకి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అయితే వారిరువురు ఆ ప్రతిపాదిత స్థలాన్ని సర్వే చేసి ఫైల్ సిద్ధం చేశారు కానీ తదుపరి చర్యలు తీసుకొనలేదు. ఇది గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్నదని,దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ ని కలిసి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను దీనిపై త్వరితగతన చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా స్థల పరిశీలన జరిగి ఫైల్ రెడీ చేయాలని ఆదేశించారు. ఇక్కడ అంబేద్కర్ భవన నిర్మాణానికి పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్ మరియు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు డా.దగ్గుమల్ల ప్రసాద్ రావు తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ప్రత్యేక చొరవ చూపడం హర్షించదగ్గ విషయమని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కొరకు వెంటనే చొరవ చూపిన జిల్లా కలెక్టర్ కి ఎస్సీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్సీ నాయకులు,మాజీ ఎంపీటీసీ డి.నటరాజ్,చిరంజీవి,నగేష్,రాజేంద్ర, జయచంద్ర,బొజ్జయ్య, మురగేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు

## ఎం.మహేష్ స్వేరో స్థానిక ఎన్నికల అసెంబ్లీ సమన్వయకర్త,పూతలపట్టు నియోజకవర్గం

**ఐరాల, స్వర్ణసాగరం అక్టోబర్ 12 :**

ఐరాల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ 2024 నుంచి ప్రజాక్షేత్రంలో మునుపెన్నడూ లేని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రాష్ట్ర ప్రజల గుండెల్లో తనదైన స్థానాన్ని పదిలం చేసుకుంటూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఆయన స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం కొరకు, అభ్యర్థుల పరిశీలన,కూటమి పార్టీల సమన్వయం,100% స్ట్రైక్ రేట్ ప్రధాన లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంట్ మరియు అసెంబ్లీ సమన్వయ కమిటీలు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గ స్థానిక ఎన్నికల అసెంబ్లీ



సమన్వయకర్తగా ఎం.మహేష్ స్వేరోని నియమించడం జరిగింది. దీనిపై ఎం.మహేష్ స్వేరో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీలో అసెంబ్లీ సమన్వయకర్తగా నాకు అవకాశం కల్పించిన జనసేనపార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కి,జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ మరియు ఆంధ్ర రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి,జనసేన పార్టీ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. పార్టీ అధ్యక్షులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,పూతలపట్టు నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తలను,నాయకులను,జనసేన పార్టీ శ్రేయోభిలాషులను మరియు కూటమి పార్టీలు తెలుగుదేశం, బిజెపి నాయకులు అందర్నీ సమన్వయం చేసుకుంటూ,ఈ స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేసే ప్రతి స్థానంలో శక్తి వంచన లేకుండా అందరికీ అండగా నిలిచి,వారు గెలిచి జనసేన పార్టీ సత్తాని చాటేలా చూస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను,జరుగుతున్న అభివృద్ధిని,మరీ ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వివిధ శాఖల ద్వారా గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి జనసేన పార్టీ అభ్యర్థులు మరియు కూటమి అభ్యర్థులు గెలిచేలా అందర్నీ సమన్వయం చేసుకుని గెలిపించుకుంటామని తెలిపారు.

# చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**పోలవరం స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్**

పోలవరం మండలంలోని చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్,పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించి,చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు,సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు, చిన్నారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సేవలు అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నగరపాలక కార్యాలయంలో పీజీ ఆర్ఎస్



**స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 12**

చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల వినతులపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. పిజిఆర్ఎస్ అర్జీలపై వేగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం టౌన్ ప్లానింగ్ -2, ఇంజనీరింగ్ -1 చొప్పున మొత్తం 3 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్, ఏసీపీ అనిల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోడూరు శ్రీ పోలేరమ్మకు పూజలు చేసిన కోడూరు సేల్ కంపెనీ కాంట్రాక్ట్ సిబ్బంది

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 12**



దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కోడూరు శ్రీ పోలేరమ్మ గ్రామ దేవతకు ఈ గ్రామంలో సెల్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అమ్మవారిని పూజించి తల్లి ఆశీర్వాదం పొందారు.శ్రీ పోలేరమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని శక్తి దేవతను ప్రార్థించారుఅమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన వారిలోకొరుటూరు సుబ్రహ్మణ్యం తలారి మల్లికార్జున్ తలారి శేఖరయ్య బద్దిక శ్రీనివాసులుపల్లెకొండ కోదండయ్య తోటకూర ప్రసాద్ కుల్లూరురమణయ్య యాట శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఉన్నారు

# సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో బాధ్యతలు..

## పవన్ కళ్యాణ్‌కు తలారి నాధముని ఎం.ఎ కృతజ్ఞతలు

## జనసేన పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తా

**స్వర్ణ సాగరం కె వి బి పురం:**



ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీలో అసెంబ్లీ సమన్వయకర్తగా తనకు బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కె వి.బి పురం మండలం కార్యదర్శి తలారి నాధముని ఎం.ఎ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, జనసైనికులను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాస్తవ సమాచారాన్ని సేకరించి పార్లమెంట్ కోఆర్డినేషన్ కమిటీకి అందజేస్తామని తెలిపారు. అధినేత పవన్ కళ్యాణ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పార్టీ లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.నిర్వాహక దళ్, సపోర్ట్ టీమ్ సభ్యులు, జనసైనికులు, పార్టీ నాయకులందరినీ సమన్వయం చేసుకుంటూ సమష్టి కృషితో ముందుకు సాగుతానని తలారి నాధముని ఎం.ఎ వెల్లడించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయావకాశాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అపస్మా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు





**నెల్లూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 12**

నెల్లూరుకెవిఆర్ గ్రాండ్ నవాపేట లో అపస్మా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ శిక్షణా తరగతులు నిర్వహించారు . ఈ శిక్షణ తరగతులను జిల్లా అధ్యక్షు లు నేలనూతల శ్రీధర్ ప్రారంభించారు. ప్రైవేటు పాఠశాలలు తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఈ శిక్షణ ఎంత ఉపయోగపడుతుందని వారు తెలిపారు. మరి ముఖ్యంగా నేటి విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ మీద శిక్షణ ఇవ్వడం చాలా మంచిది. ఈ శిక్షణా కార్యక్రమంలో నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డులోని 11 పాఠశాల నుండి 126 మంది ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఉపాధ్యాయులకు ఆర్ఓఎల్ శర్మగారు (రామకృష్ణ మిషన్) శిక్షణ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కృష్ణారావు. సిటీ సెక్రెటరీ రమేష్ ట్రెజరర్ అభిషేక్ రెడ్డి, కరస్పాండెంట్లు బాలకృష్ణ లక్ష్మీరెడ్డి శంకరు అఖిలేష్ రెడ్డి మహేంద్ర థామస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా హైదరాబాదు ఈ అభ్యాస అకాడమీ వారి శాట్( ాాఎఐఐవత్ఱటఱఎ౨ాజ్ౕఓబసవ ౧వర్ బ్రోచర్ని ఆవిష్కరించారు.

# "పచ్చటి సంసారాన్ని" "మానసికంగా" "వేధింపులు"

## పాత్రికేయ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన నాగరాజు స్వాతి దంపతులు



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం అక్టోబర్ 12**

సజావుగా సాగుతున్న పచ్చని సంసారంలో భార్యాభర్తల మధ్య తగాదాలు సృష్టిస్తూ తమ సొంత ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకు తమను వేధింపులకు గురి చేస్తున్నారని నెల్లూరు భక్తవత్సల నగర్ కు చెందిన మదనగిరి నాగరాజు స్వాతి దంపతులు పాత్రికేయ సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండలంలోని కామాక్షి నగర్ లో స్వాతి అక్క పవిత్ర ఇంటి వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తమ అక్క పవిత్రకు ఆమె భర్త నారాయణరావుకు మధ్య గొడవలు ఉన్నాయని ప్రస్తుతం ఆ వివాదం న్యాయ పరిధిలో ఉందని తెలిపారు. ఇది ఇలా ఉండగా నారాయణ రావు ఈ వివాదం నుంచి బయటపడేందుకు గౌరవప్రదమైన బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తున్న తన భర్త నాగరాజు పై మరొక మహిళను పురమాయించి అసభ్యంగా వ్యవహరిస్తూ వాట్సాప్ లు వీడియోల ద్వారా ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా మనస్సులను గాయపరుస్తున్నారని వారు ఆరోపించారు అక్క పవిత్ర వివాదంతో తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు వారు కోర్టు కేసుల నుంచి బయటపడాలన్న ఆలోచనతో తమ కుటుంబంపై దుష్ప్రచారం చేస్తూ మానసిక వేదన కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్వాతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సత్యవేడు స్థానిక ఎన్నికల సమన్వయకర్తగా వి. థామస్ నియామకం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు

**స్వర్ణ సాగరం కె వి బి పురం:**



సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో ఆర్డినేషన్ సమన్వయకర్తగా నన్ను వి. థామస్ ని, నాతో పాటు కమిటీలోని వారందరిపై నమ్మకం ఉంచి చోటు కల్పించిన మా పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, మా అన్నయ్య కొణిదల పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నాను.కష్టపడటం మాత్రమే మన చేతుల్లో ఉంటుంది. దానికి దక్కాల్సిన గుర్తింపు ఎప్పటికైనా, ఆలస్యంగానైనా వచ్చి తీరుతుంది. మన ప్రయత్నంలో నిజాయితీ ఉంటే ఈ రోజు కాకపోయినా రేపైనా సరే సమాజం మన కష్టాన్ని గుర్తిస్తుంది. ఓటమి ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడటమే అసలైన గెలుపు. గుర్తింపు రావట్లేదని ఆశ కోల్పోకండి, నిశ్శబ్దంగా మీ పని మీరు చేసుకుంటూ వెళ్ళండి. ఒకరోజు విజయమే మీ కష్టానికి సమాధానం చెబుతుంది.సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్తగా నాతో పాటు నియమితులైన అందరికీ కంగ్రాచులేషన్స్.

# నూతన ఎస్ఐకు టీడీపీ యువ నేతల అభినందనలు

## శాలువా కప్పి సన్మానం.. పూలమాలలు, స్వీట్లతో శుభాకాంక్షలు

**ఓజిలి (స్వర్ణ-సాగరం)అక్టోబర్ 12**



ఓజిలి మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావును సగుటూరు పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు స్వీట్ బాక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.టీడీపీ యువ నాయకులు కలపాటి అనిల్, సి.వి. యాదవ్, పరస పరదేశి నూతన ఎస్ఐను కలిసి అభినందనలు తెలియజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న నాయకులు.. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు బలోపేతం కావాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోలీసు యంత్రాంగం కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన ఎస్ఐ విధుల నిర్వహణలో తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# "కోడూరు" వరిగొండ" పంచాయతీలు జనరల్ కానున్నాయా?

# ప్రతి "నోట" ఇదే "మాట"

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 12**

మండలంలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన మేజర్ పంచాయతీ లు కోడూరు వరిగొండ లు రానున్న స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలలో జనరల్ అవుతున్నాయన్న ఊహాగానాలు ప్రతి చోట ఇదే మాట చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు పంచాయతీలలో టిడిపి వైకాపా లో బలమైన నేతలు ఉండడం గమనార్హం కోడూరు పంచాయతీ జనరల్ అయిన పక్షంలో వైకాపా నుంచి పార్టీకి క్రమశిక్షణకు కట్టుబడ్డ నేత మాజీ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి కి సమీప బంధువు కావల్ రెడ్డి రంగారెడ్డి పేరు వినపడుతుంది. రంగారెడ్డికి కలిసి వచ్చే అంశాలు మాజీ మంత్రి కాకాణిచొరవతో పంచాయితీ లోసిమెంట్ రోడ్లు అదే విధంగా సచివాలయ నిర్మాణం హెల్త్ క్లినిక్లుకొంతమేర సొంత నిధులు కూడా ఉపయోగించి గుర్తింపు పొందారుటిడిపిలో ఒక అసమ్మతి వర్గం రంగారెడ్డి పంచన చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.ఈయనకు ధీటుగా ఆయన సోదరుడు టిడిపికి చెందిన కావల్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ఉన్నప్పటికీబీసీలు అధిక శాతం ఉన్న ఈ పంచాయతీలో మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులుబీసీలలో పట్టుగలిగికష్టకాలంలో శాసనసభ ఎన్నికలలో టిడిపికి మెజారిటీ సాధించినవీరబోయిన గంగాధర్అభిప్రాయం ప్రామాణికంగా తీసుకొని పోటీకి దిగే అవకాశాలు ఉన్నాయిగంగాధర్ అభిప్రాయం ఇక్కడ కీలకంగా మారనుందిఇక మరో పెద్ద పంచాయతీ వరిగొండలో స్థానిక నేత ప్రస్తుత విజయ డైరీ డైరెక్టర్రాజకీయ వ్యూహాలలోరాటు తేలినవ్యూహకర్త అందరూ చిన్న బాబిరెడ్డిఅని పిలిచే కోడూరు శ్రీనివాసులురెడ్డి లేకపోతే ఆయన ప్రతిపాదించే బలమైన అభ్యర్థినిపోటీచేయించే పరిస్థితి ఉంది.ఇక వైకాపాలోసర్పంచ్ బరిలోదిగేందుకు కొందరి పేర్లు వినవస్తున్నాయి.వీరిలో పార్టీ విధేయులైన కోట శేఖర్ రెడ్డి నెల్లిపూడి సునీల్ రెడ్డిచిల్లకూరు ప్రవీణ్ రెడ్డిఉన్నారు.మాజీ మంత్రి కాకాణివైకాపా నేతలను సమన్వయపరిచి అందరి అభిప్రాయం తీసుకొని నిర్ణయించగలిగితే పోటీ గట్టిగా ఉండే పరిస్థితి ఉంటుందిఅయితే బాబిరెడ్డి పద్మవ్యూహాలుఎదుర్కొని నిలబడగలగాలి.

swarna sagaram_Swarna sagaram.qxd 10/12/2026 10:29 PM Page 2



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



## పార్థసారథికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు

### ఎమ్మెల్యే కుటుంబ సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయుడుపేట పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు



నాయుడుపేట (స్వర్ణ-సాగరం) అక్టోబర్ 12:

సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ భర్త పార్థసారథి జన్మదినం సందర్భంగా నాయుడుపేట పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్థసారథికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ మర్యాదపూర్వక భేటీలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు.. ప్రజా జీవితంలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పార్థసారథి జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరస్పర ఆత్మీయ పలకరింపులతో భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

## పండుగ వేళ సామాన్యులకు బియ్యం ధరల ఊరట

### రైతు బజార్‌లో తక్కువ ధరకే సన్నబియ్యం

### బియ్యం విక్రయ కౌంటర్‌ను ప్రారంభించిన తహసీల్దార్ శివకృష్ణయ్య



స్వర్ణ సాగరంపొదలకూరుఅక్టోబర్12

పండుగల వేళ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నుంచి సామాన్య ప్రజలకు ఊరట కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పొదలకూరు రైతు బజార్‌లో తక్కువ ధరకే నాణ్యమైన సన్నబియ్యం విక్రయాలను సోమవారం తహసీల్దార్ బి.శివకృష్ణయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరల నియంత్రణతో పాటు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు బజార్‌లో బీపీటీ సన్నబియ్యం కిలో రూ.49, కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ రకాల సన్నబియ్యం కిలో రూ.50 చొప్పున 26 కిలోల బస్తాల రూపంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆధార్ కార్డు లేదా రైస్ కార్డు వివరాలు అందించి ప్రజలు బియ్యం బస్తాలను కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఐ.రవి, రైతు బజార్ సూపర్‌వైజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీ పావనిని కలిసిన సీపీఐ నాయకులు

### మాదకద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్ సమస్యలు, భక్తుల భద్రతపై చర్చ



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి సబ్ డివిజన్ నూతన డీఎస్పీ పావనిని సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన భద్రత కల్పించడం, దేవస్థానంలో దళారీ వ్యవస్థను నిర్మూలించడం వంటి అంశాలపై డీఎస్పీతో చర్చించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, రేణిగుంట మండల కార్యదర్శి వై.ఎస్. మణి, రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి, తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ఎస్టీయూ నాయకులు గుమ్మడి మురళి, గుండాల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రాజయ్య పాల్గొన్నారు.

## పొదలకూరు లోని అగ్రిగోల్డ్ బాధితులకు విజ్ఞప్తి




స్వర్ణ సాగరంపొదలకూరుఅక్టోబరు10

పొదలకూరు రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా వారికి న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్‌బాబు తెలిపారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి అగ్రిగోల్డ్ వ్యవహారంపై పరిశీలన చేసిందన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సూచనల మేరకు డిపాజిటర్ల బాండ్ల పరిశీలన చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా పొదలకూరు మండలానికి చెందిన 1,927 మంది డిపాజిటర్లు 13వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు దర్గామిట్టలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉన్న ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో జరిగే పరిశీలనకు హాజరుకావాలని సూచించారు.డిపాజిటర్లు ఒరిజినల్ బాండ్లు, ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్, తాజా ఫొటోతో పాటు అవసరమైన పత్రాలను తీసుకురావాలన్నారు. ఒరిజినల్ బాండ్లను పరిశీలనకు మాత్రమే చూపించాలని, సంతకం చేసిన కలర్ జిరాక్స్ ప్రతులను అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఒరిజినల్ బాండ్లను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు అగ్రిగోల్డ్ బాధితులను గుర్తించి, అవసరమైన వివరాలతో పరిశీలన కేంద్రానికి హాజరయ్యేలా సహకరించాలని మస్తాన్‌బాబు కోరారు.

# నిత్య కృషీవలుడు... ప్రజా సేవకుడు మోతుకూరి సోమశేఖర్ నాయుడు







ఐరాల, స్వర్ణసాగరం అక్టోబర్ 12:

– పూతలపట్టు నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలకు, ప్రజలకు చేయూతనందిస్తూ...

– అలుపెరుగని పోరాటమే లక్ష్యంగా స్వచ్ఛందంగా ప్రజాసేవకు అంకితమై..

– తెలుగుదేశం పార్టీ అధిష్టాన నిర్ణయాలే శిరోధార్యంగా అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ..

– గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు, యువతకు క్రికెట్ టోర్నమెంటులు, ఆలయాల నిర్మాణాలకు చేయూత..

.అనారోగ్యం బారిన పడిన వారికి నగదు అందజేయడం... ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో

– అనాధ పిల్లలను చదివించడం తో పాటూ హిందువులకు, ముస్లిం సోదరులకు, క్రైస్తవ సోదరులకు మతాలకతీతంగా నిర్వహణకు విరాళాలు అందజేయడం ఆయన నైజం...!

– కూటమి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలలో విశేష గుర్తింపు పొందిన ఏకైక నాయకుడు మోతుకూరి సోమశేఖర్ నాయుడు..!

– వంద రోజుల పాటు ఐరాల మండల కేంద్రం, పాటూరు లో(వారపు సంత రోజు ) పేదలకు ఉచితంగా మధ్యాహ్నం భోజనం పంపిణీ....

– స్థానిక రైతులకు ఇబ్బందులు కలగకుండా వారపు సంత వేలంపాట, గ్రామాలకు మట్టి రోడ్లు ఏర్పాటు చేయడం, వాగుల ద్వారా ఇబ్బంది పడే వారికి ప్రత్యేక రోడ్డు సౌకర్యం కల్పించారు.

– జై శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో ఆలయాలకు, ఆపదలో ఉన్న వారికి చేయూత అందించడమే లక్ష్యం..

ఐరాల తెలుగుదేశం పార్టీ ఆశయాలను, అధిష్టానం సూచనలను పాటిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజాసేవే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మోతుకూరి సోమశేఖర్ నాయుడు నిత్య కృషివలుడుగా పేరు పొందారు. ఆపదలో ఉన్న వారికి చేయూతనందిస్తూ అటు ప్రజలకు, ఇటు పార్టీ కార్యకర్తలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. మండల వ్యాప్తంగానే కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా కూటమి సభ్యులకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఎదురైనా వారికి మనోధైర్యం కల్పిస్తూ చేయూతనందిస్తున్నారు. సంవత్సరాల తరబడి అన్ని సామాజిక వర్గాలకు ఎలాంటి పండుగలు, శుభకార్యాలు వచ్చిన నగదుతో వారికి చేయూతనందిస్తూ.... తెలుగుదేశం పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ఆదేశాలను పాటించడంలో అందరికీ మించి గుర్తింపు సాధించారు.

**తెలుగుదేశం పార్టీ కి యువతే కీలకం ....**

తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా అన్ని గ్రామాల పరిధిలో ఉన్న యువతను పార్టీ క్రియాశీలక కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా వారిని మోతుకూరి సోమశేఖర్ నాయుడు చైతన్య పరుస్తున్నారు. మరోవైపు ఇందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించడం. వారి నుంచి





సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను, అధిష్టానం సూచనలను, సంక్షేమ పథకాలను అమలు చేయడమే లక్ష్యంగా....., సూపర్ సిక్స్ కార్యక్రమాలు అర్హులైన పేదలకు చేరవేస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తున్నారు. ప్రధానంగా స్థానిక యువత ఈ దిశగా ముందుకు సాగే విధంగా వారికి చేయూతను అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా మౌలిక వసతులను గుర్తించి వాటికి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సొంత నిధులను వెచ్చిస్తున్నారు.

**ఆపదలో ఉన్న వారికి...టీడీపీ పేరుతో చేయూత ...**

నియోజకవర్గం లోని మండలాల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు ఎలాంటి ఆపద, ఇబ్బందులు తలెత్తిన మొదటిగా గుర్తుకు వచ్చే పేరు మోతుకూరి సోమశేఖర్ నాయుడు. తిరునంపల్లి హరిజనవాడ గ్రామస్తులకు లక్షల రూపాయల ఖర్చుతో వాటర్ ప్లాంట్, పొలకల సంత గేట్ లో వరకు సొంత ఖర్చులతో టెండర్ తీసి ఉచితంగా రైతులు అమ్మకాలు జరుపుకునే విధంగా అనుమతి ఇవ్వడం. మూడు సంవత్సరాల పాటు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ద్వారా ఉచితంగా మధ్యాహ్న భోజనం పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్వహణకు ఒక ఆలయానికి వేరువేరుగా చొప్పున దాదాపు 15 ఆలయాలకు విరాళాలు అందజేత. గుండ్లపల్లి పంచాయతీలోని ఉప్పరపల్లి గ్రామస్తులకు వాగు పొంగడంతో దెబ్బతిన్న రోడ్డును మరమ్మతులు చేయడం, వినాయక చవితి, గంగ జాతర, క్రిస్మస్, రంజాన్, పర్వదినాలకు చేయూతను అందించడం ఈ కార్యక్రమాలు అన్నీ కూడా అధిష్టానం గుర్తింపు మేరకు పార్టీ పెద్దల సూచనలతో నిర్వహిస్తున్నారు.నియోజకవర్గం వ్యాప్తంగా చేయూతఅందిస్తున్నారు.

పూతలపట్టు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు, గ్రామస్తులకు అందజేసిన విరాళాలు మచ్చుకు....

– సింగంశెట్టి గ్రామము ఎస్సీ కాలనిలో ఆలయ నిర్మాణానికి విరాళం

– వేదగిరి వారి పల్లి గ్రామంలో ఆలయ నిర్మాణానికి విరాళం

– గుండ్లపల్లి పంచాయతీ ఉప్పరపల్లి గ్రామ మౌలిక వసతుల కోసం విరాళం

– దివిటి వారి పల్లి ఆటస్థలం అభివృద్ధికి విరాళం.

– బీరప్ప చెరువు గ్రామంలో ఆలయ నిర్మాణానికి విరాళం

– నాంపల్లి గ్రామం ,తెల్లగుండ్ల పల్లి కట్టమీద గంగమ్మ ఆలయానికి విరాళం, నెల్లిమంద ఆలయానికి విరాళం.

– అక్కం చెరువుపల్లి శివాలయం అభివృద్ధి కొరకు దేవస్థాన కమిటీకి విరాళం అందజేశారు.

– పాటూరు వద్ద ఉన్న కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందచేశారు

– ఐరాల, కాణిపాకం ఉన్నత పాఠశాల, కళాశాల లో చదివే విద్యార్థులకు పుస్తక సామాగ్రి, పాఠశాల అభివృద్ధికి చేయూత అందజేశారు.

– పాతపాలెంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ కు చేయూత

– 35 యల్లంపల్లి, ఐ కే రెడ్డిపల్లి, నాగవాండ్ల పల్లి, పుల్లయ్య గారిపల్లి గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి ఆర్థిక చేయూత అందించారు.

– పూతలపట్టు మండలం వావిల్ తోట, కోట్లపల్లి ఆలయాలకు ఆర్థిక చేయూతను అందించారు. పోటుకనుమ పంచాయతి సంతానేశ్వర స్వామీ ఆలయ రహదారికి సిమెంటు లోడు విరాళం.

– గుబల్లవారి పల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను స్థాపించారు. ప్రజలకు తాగినటి సమస్యను తీర్చారు.ఎస్సీ కాలనీ కి ఆలయ అభిరుద్ది కి విరాళం.

**అధిష్టానంతో సత్సంబంధాలు... వేల మందికి ఉపాధి**

మోతుకూరి సోమశేఖర్ నాయుడు తెలుగుదేశం పార్టీ అధిష్టానం, పార్టీ ప్రధాన నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ గెలుపుకు కృషి చేశారు. కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని లాంటి పెద్దలతో మంచి సత్సంబంధాలను కలిగి ఉన్నారు. బెంగళూరు పట్టణంలో జై శ్రేష్ట ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ప్రధానంగా చిత్తూరు జిల్లా నుంచి వెళ్లిన వ్యక్తులకు ఉద్యోగ, ఆర్థిక చేయూతలను ఆయన అందజేస్తున్నారు.

## రాయల చెరువు బాధిత రైతులకు పరిహారం చెల్లించండి.. సిపిఎం



స్వర్ణ సాగరం కె వి బి పురం:

రాయలచెరువు బాధితుల రైతులకు పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్, మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు డిమాండ్ చేశారు.సోమవారం నాడు రాయలచెరువు బాధిత రైతులతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు తాసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేసి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ ఆరవ తేదీన రాయలచెరువు తెగిన ఘటనలో పాతపాలెం, ఒళ్లూరు, కళత్తూరు రైతుల భూములు సుమారు రెండువేల ఎకరాలకు పైగా ఇసుక మేట వేసి రాళ్లు రప్పలతో కోతకు గురి అయినాయని తెలిపారు. రైతులు పంటలు పెట్టేందుకు వీలు లేకపోవడంతో గత రెండు పంటలను కోల్పోయి రైతుల అప్పులు పాలు అయినారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన కోటి రూపాయలు పరిహారం కేవలం పెద్ద రైతులకే చెందే విధంగా ఉన్నదని రైతుల ఆరోపిస్తున్నారని తెలిపారు. తక్షణమే రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైన నిజమైన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూములు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ ఆందోళనకు స్పందించిన తాసిల్దారు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడి పరిహారం అందరికీ చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాతపాళ్యం ఓల్లూరు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాల్య వివాహాలను అంతం చేద్దాం -- బాలల హక్కులను కాపాడుదాం

### బాలికల విద్య, భద్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్



కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 12

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎం.కె.ఆర్.ఎస్.టి. కాలనీలో ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాలికలు చదువును మధ్యలో ఆపకుండా కొనసాగించాలని, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలికల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారి హక్కులను పరిరక్షించేందుకు సమాజమంతా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, వివక్ష, ఇతర అన్యాయాలను అరికట్టి, వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. "బాల్య వివాహాలను అంతం చేద్దాం -- బాలల హక్కులను కాపాడుదాం" అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా ప్రతి బాలికకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన భవిష్యత్తును అందించేందుకు సమాజమంతా కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టపరమైన నిబంధనలకు విరుద్ధమని, బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. బాల్య వివాహాల నివారణతో పాటు బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలికలు, కాలనీవాసులు, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/1906
జాతీయ తెలుగు దినపత్రిక



# అత్తివరంలో ఎం.ఎస్.ఎం. రెడీమిక్స్ అండ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం!

## నాణ్యమైన కాంక్రీట్.. నిర్మాణ రంగానికి నమ్మకమైన సేవలు.. కంపెనీ ప్రతినిధుల వెల్లడి

**ఓజిలి (స్వర్ణ-సాగరం)అక్టోబర్ 12:**

నిర్మాణ రంగంలో నాణ్యతకు, సాంకేతిక ప్రమాణాలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా ఓజిలి మండలం అత్తివరం వద్ద సోమవారం ఎం.ఎస్.ఎం. రెడీమిక్స్ అండ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఏర్పాటు చేశారు. ఆధునిక నిర్మాణ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన రెడీ మిక్స్ కాంక్రీట్ (=వీజ) అందించాలనే లక్ష్యంతో సంస్థను ప్రారంభించినట్లు ప్రతినిధులు తెలిపారు. భవన నిర్మాణాల నుంచి భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వరకు నాణ్యమైన కాంక్రీట్ సరఫరా చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు గంట మధుసూదన్ నాయుడు, సుబ్బారెడ్డి,మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత నిర్మాణ రంగంలో కాంక్రీట్ నాణ్యత భవనాల పటిష్ఠత, మన్నికలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఎం.ఎస్.ఎం. రెడీమిక్స్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థ ద్వారా నిర్మాణ రంగానికి నాణ్యతతో కూడిన రెడీ మిక్స్ కాంక్రీట్‌ను అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

**చిన్న ఇంటి నిర్మాణం నుంచి భారీ ప్రాజెక్టుల వరకు..**

వ్యక్తిగత గృహ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాలు, బ్రిడ్జిలు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలకు అవసరమైన కాంక్రీట్‌ను వినియోగదారుల



అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయడమే తమ లక్ష్యమని ప్రతినిధులు తెలిపారు. నిర్మాణదారులు, కాంట్రాక్టర్లు, బిల్డర్లు, ఇంజినీర్లు, వ్యక్తిగత గృహ యజమానులకు అందుబాటులో ఉంటూ, వారి నిర్మాణ అవసరాలకు తగిన సేవలు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

**నాణ్యతకు పెద్దపీట.. నిర్మాణానికి పటిష్ఠత**

రెడీ మిక్స్ కాంక్రీట్ ప్రత్యేక ప్లాంట్‌లో నిర్దేశిత మిశ్రమ నిష్పత్తుల ప్రకారం తయారవుతుంది. సిమెంట్, ఇసుక, కంకర, నీరు తదితర ముడిసరుకులను తగిన ప్రమాణాల మేరకు మిశ్రమం చేయడం ద్వారా నిర్మాణ పనులకు అనువైన కాంక్రీట్‌ను సిద్ధం చేస్తారు. నిర్మాణ అవసరాలకు అనుగుణంగా సరైన కాంక్రీట్ గ్రేడ్‌ను ఎంపిక చేసుకోవడం, నాణ్యతా పరీక్షలు నిర్వహించడం, నిర్ణీత సమయంలో నిర్మాణ ప్రదేశానికి సరఫరా చేయడం ద్వారా పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది.సంప్రదాయ పద్ధతిలో నిర్మాణ స్థలంలోనే కాంక్రీట్ తయారు చేయాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ, పనుల ప్రణాళిక, సమయపాలన, మిశ్రమ నాణ్యత నియంత్రణలో రెడీమిక్స్ విధానం ఉపయోగ పడుతుందని నిర్మాణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సేవలు అందించేందుకు సంస్థ కృషి చేయనుంది.

**నిర్మాణ రంగానికి సేవలందించడమే లక్ష్యం**

అత్తివరం వద్ద సంస్థ ఏర్పాటు కావడం స్థానికంగా నిర్మాణ పనులు చేపట్టే వారికి రెడీ మిక్స్ కాంక్రీట్ సరఫరా సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి దోహదపడనుంది. నాణ్యత, సమయపాలన, వినియోగదారుల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ నిర్మాణ రంగంతో అనుసంధానమై ముందుకు సాగాలని సంస్థ ప్రతినిధులు ఆకాంక్షించారు.నిర్మాణం అనేది కేవలం ఇటుకలు, సిమెంట్‌తో గోడలు నిర్మించడం మాత్రమే కాదని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే పటిష్ఠమైన కట్టడాలను రూపొందించే బాధ్యత అని పేర్కొన్న ప్రతినిధులు.. ఆ లక్ష్యానికి అనుగుణంగా నాణ్యమైన రెడీమిక్స్ కాంక్రీట్ సరఫరా ద్వారా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# గూడూరులో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు

## శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**గూడూరు: (స్వర్ణ సాగరం) అక్టోబర్ 12**

గూడూరు పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) పథకం కింద పట్టణ పరిధిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గూడూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. రూ.75 లక్షలతో పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, రూ.1.27 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించామని తెలిపారు. అలాగే రూ.కోటి వ్యయంతో మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.





పట్టణంలోని అన్ని వార్డుల్లో రూ.84 లక్షలతో డ్రైనేజీల పూడికతీత పనులు చేపట్టినట్లు వెల్లడించారు.అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) 2.0 పథకాల నిధులతో తాగునీటి సరఫరా, డ్రైనేజీల అభివృద్ధి, పైప్‌లైన్ మరమ్మతులు, జీఆర్‌పీ పైప్‌లైన్ల మార్పు, చెరువుల అభివృద్ధి తదితర పనులు కలిపి సుమారు రూ.194.32 కోట్లతో కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో గూడూరు మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులను, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు బేరీజు వేసుకోవాలని డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో గతంలో ఉన్న పరిస్థితులకు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ప్రజలు తమ నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యం: డాక్టర్ దద్దాల

**-మున్సిపాలిటీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేయడం ఖాయం**

**-పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి పనిచేయాలి**

**-అక్రమకేసులకు భయపడేదిలేదు -కార్యకర్తలకు అండగా ఉంటా**



**కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 12**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సూచించారు.స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో 32 వార్డులకు సంబందించిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగత అభిప్రాయాలు, విభేదాలకు తావివ్వకుండా పార్టీ విజయమే పరమావధిగా మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషిచేయాలన్నారు.వార్డుల వారీగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని,క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ వారి విశ్వాసాన్ని చూరగొనాలని పిలుపునిచ్చారు.వార్డుల రిజర్వేషన్లు ఖరారైన అనంతరం అభ్యర్థుల ఎంపికకు అనుగుణంగా పార్టీ శ్రేణులంతా ఒకే తాటిపైకి వచ్చి పనిచేయాలని సూచించారు. అభ్యర్థి ఎవరనే దానికంటే పార్టీ విజయం ముఖ్యమని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పరస్పర సహకారం, సమన్వయం, పట్టుదల కీలకమని పేర్కొన్నారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచుకుంటూ ప్రజల మద్దతు కూడగట్టాలని, చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సమష్టి కృషితో విజయాన్ని సాధించి జగనన్నకు, శివన్నకు కానుకగా అందిద్దామన్నారు.బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు.వైఎస్ జగన్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన మేలును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.కూటమి పాలన అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని,కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.ఈ మోసాలన్నిటిని ప్రజల్లో ఎండగట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని, అధికార పార్టీ నాయకులు ప్రలోభాలకు, బెదిరింపులకు ఎవరూ అధైర్య పడవద్దు అండగా ఉంటానన్నారు .పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, జగనన్న 2.0లో కార్యకర్తలకే పెద్దపీట వేస్తామని దద్దాల నారాయణ యాదవ్ స్పష్టం చేశారు. ఏ ఒక్క కార్యకర్తకు సమస్య ఎదురైనా పార్టీ నాయకులంతా అండగా నిలుస్తారని దద్దాల నారాయణ యాదవ్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# ఏలూరు పార్లమెంటు పరిధిలో రూ. 20 కోట్ల రోడ్ల పనులకు అనుమతి..

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్.**

**గ్రామాల్లో రూ.20 కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరు**



**ఏలూరు,స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్**

వీబీ-జీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఈ ఏడాది (2026-27) దాదాపు 20 కోట్ల విలువైన సీసీ రోడ్లకు అనుమతులు మంజూరు చేశామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల కోడ్ రాకముందే ఇప్పటి వరకూ మంజూరైన పనులను వెంటనే మొదలు పెట్టాలని నాయకులకు, అధికారులకు ఎంపీ సూచించారు. ఈ మేరకు ఏలూరు పార్లమెంటు పరిధిలోని 27 మండలాల టీడీపీ ఇన్‌ఛార్జిలు, నాయకులతో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా మాట్లాడిన ఎంపీ, ఆ వివరాలను మీడియాకు విడుదల చేశారు,ఎమ్మెల్యేలు, మండల నాయకులు, ప్రజల నుంచి తన వద్దకు వచ్చిన వినతుల మేరకు దాదాపు అన్ని పనులు కూడా మంజూరు చేయడం జరిగిందని ఎంపీ స్పష్టం చేశారు,మంజూరు చేసిన పనుల వివరాలను ఎమ్మెల్యేలకి,మండల పార్టీ అధ్యక్షులకి, పార్టీ ఇంచార్జిలకు అందరికీ కూడా తన కార్యాలయం ద్వారా సమాచారం అందించామని చెప్పిన ఎంపీ, పనులు మంజూరు అయిన గ్రామాలలో వెంటనే శంకు స్థాపనలు చేసి, పనులు మొదలు పెట్టాలని కోరారు, 2026-27 ఏడాదికిగాను ఇప్పటి వరకూ మంజూరు చేసిన పనుల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం రూ.19.8 కోట్లు విలువైన సీసీ రోడ్లు మంజూరు చేసినట్లు ఎంపీ వివరించారు, పంచాయతీల తీర్మానాలు అందకపోవడం వల్ల పనులు మంజూరు కాని గ్రామాలకు రాబోవు రోజుల్లో రెండో విడతలో నిధులు మంజూరు చేస్తామని ఎంపీ తెలిపారు,గత ఏడాది భారీగా స్మశానవాటికలకు నిధులు కేటాయించామని,వాటి పనులు దాదాపు పూర్తికావచ్చాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చెప్పారు,అయితే, ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు స్మశానవాటికలకు నిధులు కేటాయించడంలేదన్నారు, స్మశానవాటికలకు రాబోవు రోజుల్లో మళ్ళీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు,ఏలూరు పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలలో మండల నాయకులు, ఇంచార్జిలు గాని, సర్పంచులుగానీ, ప్రజలుగానీ ఎవరెవరు రోడ్లు అడిగారో వాళ్ళందరికీ కూడా సీసీ రోడ్లు మంజూరు చేశామని ఎంపీ స్పష్టం చేశారు. అన్ని పనులు వెంటనే మొదలుపెట్టాలనిమండల పార్టీ నాయకులకు, పార్టీ ఇంచార్జిలకు ఎంపీ దిశానిర్ధేశం చేశారు.

# అంబులెన్స్‌లో పురుడు పోసుకున్న గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మ



**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

కె.వి బి పురం మండలంలో అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ గర్భిణికి సురక్షిత ప్రసవం చేశారు. అందిన వివరాల ప్రకారం... కె వి బి పురం మండలం పూల్ నాయుడు కండ్రిగ గ్రామం నికి చెందిన భారతి (24) అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అక్టోబర్ 12, 2026 ఉదయం 7:30 గంటలకు కాల్ అందిన వెంటనే అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి పి సురేఖ పైలట్ ఎన్ నాగయ్య అక్కడకు చేరుకుని బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోని కోవనూరు రోడ్డు సమీపంలో నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో అంబులెన్స్‌లోనే సిబ్బంది వైద్య సహాయంతో ప్రసవం చేయగా, భారతి పండంటి ఆడబిడ్డకు జన్మించింది. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. అత్యవసర వేళ సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాపాయం తప్పించి, సురక్షిత ప్రసవం చేసిన 108 అంబులెన్స్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

# కనిగిరి వైయస్ఆర్‌సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల కు పామూరు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవముల ఆహ్వానం



**కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 12**

కనిగిరినియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పామూరు పట్టణంలో కొలువైయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ 11 వ తేది నుండి 20 వ తేది వరకు జరుగు దేవి శరన్నవరాత్రి మహోత్సవములలో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేసిన దేవస్థానం అధ్యక్షులు కోటా నరసింహారావు, ఉపాధ్యక్షులు మంచికంటి మధు, కార్యదర్శి గాదంశెట్టి గురు నారాయణ, కోశాధికారి దర్శి రాజేష్,జాయింట్ సెక్రటరీ కొత్తూరు గోపాలు తదితరులు...

# కనిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులి శాంతి ని పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 12**

కనిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులి శాంతి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు సోమవారం కనిగిరి లోని శాంతి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పులి రాధా కృష్ణారెడ్డి ,సిరుపా గోవర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, పోలిచర్ల రహీమ్ బాషా, రషీద్,మార్తల రామురెడ్డి, హరి, షేక్ షరీఫ్, రహిమాన్, కరీముల్లా, కె వెంకట నరసయ్య, ఎస్ అంజనాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఈవో చిట్టిబాబును మర్యాదపూర్వకంగా కలిసిన పేపళ్ల అమరయ్య నాయుడు



**గూడూరు: (స్వర్ణ సాగరం) అక్టోబర్ 12**

గూడూరు పట్టణంలోని పలు దేవాలయాలకు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిగా (ఈవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిట్టిబాబును, గూడూరు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు పేపళ్ల అమరయ్య నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకులు, స్వీపర్లకు జీతాల చెల్లింపులు, దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహకారం అందించడం తదితర అంశాలపై ఈవోతో చర్చించారు. రాబోయే డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలు, నూతన సంవత్సర సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.దేవస్థాన అభివృద్ధికి ధర్మకర్తల మండలి తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని పేపళ్ల అమరయ్య నాయుడు తెలిపారు. దేవస్థాన నిర్వహణ, భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించడం వంటి పలు అంశాలపై ఈవోతో చర్చించారు.

# ఎలక్షన్ కు ముందే మామిడి రైతులకు ఇవ్వాల్సిన. డబ్బులు ఇవ్వండి.



ఈ దినం చిత్తూరు జిల్లా కలెక్టర్ ని మామిడి సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలుసుకొని మాట్లాడి వినతి పత్రం అందించారు. జిల్లా అధ్యక్షులు మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్లకు ముందే మామిడి రైతులకు ప్రభుత్వ సబ్సిడీ నగదును అకౌంట్లో వేయాలని. మామిడికాయల తోలి నాలుగు నెలలు గడుస్తున్నా.. గుజ్జు పరిశ్రమలురైతులకు బిల్లులు డబ్బులు ఇవ్వలేదని. పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకొని రైతుల అకౌంట్లో నగదు పడేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వర్షాలు లేక మామిడి చెట్లు ఎండిపోతున్నాయని. ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని కోరారు. రాబోతున్న కరువును ఎదుర్కోవడంలో ప్రభుత్వం మామిడి రైతులకు అండదండగా ఉండాలని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. బంగారు మురళి.కోశాధికారి సంజీవరెడ్డి. కార్యదర్శి.సందీప్ ఉమాపతి రెడ్డి. జిల్లా నాయకులు చెంగలరాయ రెడ్డి. జయదేవయ్య. పాల్గొన్నారు.

# ఎలక్షన్ కు ముందే మామిడి రైతులకు సబ్సిడీ డబ్బులు అందించండి



బంగారుపాళ్యం,స్వర్ణసాగరం,అక్టోబర్ 12

చిత్తూరు జిల్లా మామిడి సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలుసుకొని మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన 4 రూపాయలు సబ్సిడీ అందించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలముందే మామిడి రైతులకు ప్రభుత్వ సబ్సిడీ నగదును అకౌంట్లో వేయాలని. మామిడికాయల తోలి నాలుగు నెలలు గడుస్తున్నా గుజ్జు పరిశ్రమలు రైతులకు బిల్లులు డబ్బులు ఇవ్వలేదని. పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకొని రైతుల అకౌంట్లో నగదు పడేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వర్షాలు లేక మామిడి చెట్లు ఎండిపోతున్నాయని. ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని కోరారు. రాబోతున్న కరువును ఎదుర్కోవడంలో ప్రభుత్వం మామిడి రైతులకు అండదండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. బంగారు మురళి.కోశాధికారి సంజీవరెడ్డి. కార్యదర్శి.సందీప్ ఉమాపతి రెడ్డి. జిల్లా నాయకులు చెంగలరాయ రెడ్డి. జయదేవయ్య. పాల్గొన్నారు

# జనసేన ఏలూరు అసెంబ్లీ సమన్వయ కర్త గా నారా శేషు!

## పులి శ్రీరాములు హర్షం



ఏలూరు స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

జనసేన పార్టీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కర్త గా ప్రముఖ వాణిజ్యవేత్త జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు ఎంపిక పట్ల ఆంధ్ర గాంధీ జాతీయ మహా విద్యాలయం మాజీ ట్రస్టీ పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు,మెగా ఫ్యామిలీ అభిమానిగా, చిరకాలంగా పలు ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తూ,ప్రజారాజ్యం పార్టీ నుండి జనసేన వరకూ సుదీర్ఘ కాలం సేవలందించిన నారా శేషు కు కొంత ఆలస్యంగానైనా పార్టీ గుర్తింపు రావటం శుభపరిణామం అన్నారు, పవన్ కల్యాణ్ భావజాలాన్ని నింపుకున్న నారా శేషు కూటమి పార్టీల మధ్య సమన్వయం సాధించాలన్నారు,సమాజ సేవ లో నిరంతరాయంగా చేస్తున్న కృషి కీ డా ఎపీ జే అబ్దుల్ కలాం అంతర్జాతీయ అవార్డు అందుకున్న నారా శేషు జనసేన పార్టీ సమన్వయకర్త గా విధినిర్వహణ లో సమర్ధవంతంగా కృషిచేస్తూ, ప్రజామన్ననలను పొందాలని పులి శ్రీరాములు ఆకాంక్షించారు,రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పులి శ్రీరాములు అభినందనలు తెలిపారు,

# బంగారుపాలెం మండలంలోని అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల స్వీకరణ



బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.అక్టోబర్ 12

బంగారుపాలెం మండలంలోని అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల స్వీకరణ ఈనెల 14వ తేదీన చిత్తూరు నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఏఆర్ పోలీస్ కార్యాలయంలో బంగారుపాలెం మండలంలోని అగ్రి గోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన కార్యక్రమం ఉంటుందని బంగారుపాలెం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐడి అధికారుల సూచన మేరకు బంగారుపాలెం మండలంలోని అగ్రిగోల్డ్ బాధితుల వివరాలను సేకరించి ఉన్నారని ఇందులో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు సాయుధ దళాల కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన కార్యక్రమం ఉంటుందన్నారు బంగారుపాళ్యం మండలంలోని అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన ఈ నెల 14 వ తేదీన ఉంటుందని కావున సంబంధిత బాధితులు ఈనెల 14వ తేదీ సాయుధ దళాల కార్యాలయంలో హాజరై వారి యొక్క బాండ్లను సమర్పించి పరిశీలన చేసుకోవాలని సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ నరసమ్మ



ఐరాల,స్వర్ణసాగరం అక్టోబర్ 12:

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పొలకల సచివాలయంలో పొలకల రెడ్డి వారి పల్లి గ్రామం నందు సోమవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ జి.ఎస్ లక్ష్మీనరసమ్మ చుట్టుపక్కల గ్రామ ప్రజల అందరికీ బీపీ,షుగర్ మరియు హెచ్ బి,పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిపి షుగర్ పేషెంట్లతో పాటుగా థైరాయిడ్ పేషెంట్స్,బాలింతలు మరియు గర్భవతులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రజలతో బీపీ షుగర్ ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని దానివలన తీవ్ర పరిమాణాలు అరికట్టవచ్చునని ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్ వైద్యాధికారిని డాక్టర్ వాణి, ఎమ్ ఎల్ హెచ్ పి కరిష్మా, డి ఇ ఓ మనోజ్ కుమార్,ఏఎన్ఎం మోహన మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## ఎస్‌సీఆర్ఎంయూ డోర్నకల్ శాఖ నాలుగో కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహణ

డోర్నకల్ అక్టోబర్ 12

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్‌సీఆర్ ఎంయూ) డోర్నకల్ శాఖ నాలుగో కార్యవర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పి. రవీందర్, డివిజనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఎస్.కె. ఖాజా బాబాకు శాఖ నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డివిజనల్ సెక్రటరీ పి. రవీందర్ మాట్లాడుతూ డోర్నకల్ సెక్షన్‌లోని రైల్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇంజనీరింగ్, రన్నింగ్ స్టాఫ్, టీఆర్‌డీ, సీ అండ్ డబ్ల్యూ, ఎలక్ట్రికల్, ఎస్ అండ్ టీ తదితర విభాగాల ఉద్యోగుల సమస్యలను శాఖ కార్యవర్గ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ శాఖ బ్రాంచ్ చైర్మన్ కామ్రేడ్ చరణ్ నాయక్, బ్రాంచ్ సెక్రటరీ



కామ్రేడ్ అంజయ్య, కోశాధికారి కామ్రేడ్ సుందరయ్య, అసిస్టెంట్ సెక్రటరీలు కామ్రేడ్స్ కరణ్ సింగ్, రమేష్ బాబు, నరేష్, వైస్ చైర్మన్లు కామ్రేడ్స్ నాగశేషు, బానోత్ సుమన్, బానోత్ అరుణ్, యూత్ కమిటీ సభ్యులు కామ్రేడ్స్ నరేష్, సునీల్, కృష్ణ, అంజయ్య, బావ్ సింగ్, సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశానం రోడ్డుపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు



పెళ్లకూరు స్వర్ణసాగరం అక్టోబర్ 12

మండలంలోని భీమవరం గ్రామానికి సంబంధించిన స్మశానం రోడ్డు నిర్మాణం విషయంలో అదే ప్రాంతానికి చెందిన శశిధర్ అనే వ్యక్తి సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. గ్రామానికి సంబంధించిన స్మశానం రోడ్డు తమ భూముల్లో అక్రమంగా ఏర్పాటు చేశారని ఇటీవల సర్వే చేపట్టి గుర్తించినట్లు బాధితులు వెల్లడించారు. అందువల్ల అక్రమంగా ఏర్పాటు చేసిన స్మశానం రోడ్డు తొలగించి తమ భూములను అప్పగించాలని ఫిర్యాదులో కోరారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడుగా గోగుతట్టు

పెళ్లకూరు స్వర్ణసాగరం అక్టోబర్ 12



భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడుగా పెన్నేపల్లి గ్రామానికి చెందిన గోగుతట్టు మురళి ని ఎన్నుకున్నట్లు సోమవారం ఆ పార్టీ కార్యాలయం వెల్లడించింది. మండల పార్టీ మాజీ అధ్యక్షులుగా ఉన్న మురళి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు వివరించారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో బిజెపి విజయానికి కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన మురళిని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యద్దల నరేంద్ర రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు పలువురు పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

# ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ కత్తి శ్రీనివాసులు

బంగారుపాల్యం.స్వర్ణ సాగరం.అక్టోబర్ 12




చిత్తూరు జిల్లా పూతల పట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో రాబోవు స్థానిక ఎన్నికల సందర్భంగా సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం బంగారుపాలెం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు తన సిబ్బందితో పరిశీలించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలైన తుంబకుప్పం తదితర గ్రామాలలో ప్రతిష్ట భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా నిర్వహించే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని మండలంలోని ప్రజలు పోలింగ్ కేంద్రాల్లో స్వచ్ఛందంగా ఓటు వేసే విధంగా విధులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు

# బాల త్రిపుర సుందరీదేవి.. అవతార మూర్తిగా.. ఆరిమాని గంగమ్మ



శ్రీ రంగరాజపురం:స్వర్ణసాగరం: అక్టోబర్ 12:

ఎస్ ఆర్ పురం మండలం, తయ్యూరు పాయకట్టు, ఇలవేల్పు శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి దసరా ఉత్సవాలు రెండవ రోజుసోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకట చలపతి ఆచార్యులు అమ్మవారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.. అంతకు ముందుగా అమ్మవారి యాగశాలలో ఉతిష్ట గణపతి హోమం బాల త్రిపుర సుందరి దేవి కలశార్చన, మహాభిషేకం షోడష పూజలు వేద పండితులు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం రాత్రి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా పురవీధులు ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జలంధర్ నాయుడు వైస్ చైర్మన్ వెంకటరామయ్య, ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచలపతి ఆచార్యులు ,రాజేంద్రన్, కమిటీ సభ్యులు నీలమ్మ గురవయ్య అమృత చందు జయలక్ష్మి రాజేశ్వరి పాయకట్టు పెద్దలు సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, పైనేని ధనుంజయ నాయుడు, శ్రీహరి రెడ్డి, మునిరత్నం రెడ్డి, మధు, భూపతిరెడ్డి, దేవరాజు ల రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సుందర్ రెడ్డి పాయకట్టు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

స్వర్ణ సాగరంపొదలకూరుఅక్టోబర్12

గ్రామాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.పొదలకూరు మండలంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు.ముందుగా మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ' కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన పంచాయతీలకు కూటమి ప్రభుత్వం తిరిగి పూర్వవైభవం తీసుకువస్తోందని, నిధుల మంజూరుతో పల్లెల్లో ప్రగతి వెలుగులు నింపుతున్నామని పేర్కొన్నారు.

**రత్నగిరిలో తాగునీటి ఇబ్బందులకు చెక్...**తాటిపర్తి కార్యక్రమం ముగించుకుని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేరుగా రత్నగిరి గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రత్నగిరి గ్రామ ప్రజల దశాబ్దాల తాగునీటి సమస్యకు ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభంతో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. రాబోయే రోజుల్లో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని భరోసా ఇచ్చారు.ఈ



కార్యక్రమాల్లో పొదలకూరు మండల కూటమి నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.